

చీమలపాడు బాధిత కుటుంబానికి పరిహారం చెక్ అందచేస్తున్న మంత్రి పువ్వాడ, ఎంపీ నామ (వార్త 2లో)




# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

బుధవారం | 26 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 10


# మాటలొద్దు...దమ్ముంటే పోటీ చెయ్

- రేణాకాచౌదరికి మంత్రి పువ్వాడ సవాల్
- ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని స్పష్టం
- చిప్పకూడు తిన్న రేవంత్ మాటలు ఖమ్మం ప్రజలు నమ్మరు
- సమన్వయంతో ముందుకు సాగుదాం
- ఊరూరా అభివృద్ధి.. గడపగడపకూ సంక్షేమం
- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో శ్రేణులకు పువ్వాడ పిలుపు



**ఖమ్మం, ఏప్రిల్ 25(మనం బ్యూరో) :** వ్యక్తిగత దూషణలు, పనికిరాని మాటలొద్దు...దమ్ముంటే ఖమ్మంలో నాపై పోటీ చేయి. నేను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాజీ కేంద్ర మంత్రి రేణుకాచౌదరికి సవాల్ విసిరారు. ఖమ్మంలో ఎవరి సత్తా ఏంటో తేల్చుకుందామన్నారు. మమత గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన బిఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ స్థాయి ప్రతినిధుల సభలో మంత్రి మాట్లాడారు. తాను ఖమ్మంలోనే పుట్టానని, పెరిగానని, ఇక్కడే ఉంటానని, తనపై దమ్ముంటే పోటీ చేయాలని అన్నారు. వలస పక్షులను తరిమితరిమి కొట్టాలన్నారు. కేంద్ర మంత్రిగా రేణుకాచౌదరి ఖమ్మానికి చేసిందేమీ లేదన్నారు. ఓటుకు నోటు కేసులో చిప్పకూడు తిన్న రేవంత్‌రెడ్డి మాటలు ఖమ్మం ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అజేయ విజయాన్ని సొంతం చేసుకొని మూడోసారి సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అధికారంలోకి రావటాన్ని ఏ శక్తి ఆపలేదని, అందుకు నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి విజయాన్ని సాధించాలని అన్నారు. కేసీఅర్ నాయకత్వంలో 9 ఏండ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తద్వారా రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి రావాలనే పట్టుదలతో గులాబీ నేతలు కృషి చేయలని సూచించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులు ప్రజలకు వివరించాలని సూచించారు. బీజేపీయేతర పాలిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ఎక్కడికక్కడ వివరించాలన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీలను కేంద్రం తన స్వార్థరాజకీయాల కోసం ఎలా వాడుకుంటున్నదో ప్రజలకు చెప్పాలని హితబోధ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు, రజక సంఘం రాష్ట్ర నాయకులు రెగళ్ళ కొండల అధ్వర్యంలో పలువురు మంత్రి పువ్వాడ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రఘునాధపాలెం మండలం వెపకుంట్ల గ్రామం నుండి ఎంఎల్ పార్టీ నుండి శీలం మల్లయ్య అధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

## దేశంలో కేసీఆర్‌ను మించిన నాయకుడు లేడు

- ఒక్క సీఎం పదవి తప్ప అన్నీ చేసినా.......
- నేను వేసిన రోడ్లపై నడుస్తూ, నేనిచ్చిన నీళ్ళు తాగుతూ వనమా ఏం చేసాడని కొత్త బిచ్చగాళ్ళు అడుగుతున్నారు
- ఆత్మీయ సమ్మేళనంలో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 25 (మనం ప్రతినిధి) :** దేశంలో కెసిఆర్ ను మించిన నాయకుడు ఎవరూ లేరని, దేశానికి ఆశా కిరణం కేసీఆరేనని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో వనమా మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం దేశానికే రోల్ మోడల్ అని, తెలంగాణ రాష్ట్రంలో ఉన్నన్ని సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని, అభివృద్ధి అంటే కేసిఆర్ , కేసిఆర్ అంటే అభివృద్ధి , వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయాన్ని ఏ శక్తి అడ్డుకోలేదని, మరల కేసీఆర్ విజయం సాధించి , హ్యాట్రిక్ సాధిస్తారని జోస్యం చెప్పారు. తెలంగాణ పథకాలను ప్రజల్లోకి కార్యకర్తలు తీసుకువెళ్లాలని, బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం బలగం అని వనమా పేర్కొన్నారు. ప్రతిపక్ష విమర్శలను ప్రతి ఒక్కరూ ఖండించాలని, ప్రతిపక్షాలవి బూటకపు మాటలని, దేశాన్ని విచ్చినం చేయాలని బిజెపి కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ప్రతిపక్షాలవి అధికారంలోకి రావాలని పగటి కలలు కంటున్నారని, కేసిఆర్ , కేటిఆర్ ను విమర్శించే వాళ్ళందరూ మనకు శత్రువులేనని, 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర తనకుందని వనమా తెలిపారు. ఒక్క సీఎం పదవి తప్ప అన్ని పదవులు చేసినవాడినని వనమా తెలిపారు. 7 గురు ముఖ్యమంత్రిలు దగ్గర ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉన్న వాడినని, కింద స్థాయి నుంచి అంచలంచలుగా ఎమ్మెల్యేగా , మంత్రిగా పనిచేశానని, కొత్తగూడెం నియోజకవర్గంలో ఏ పల్లెకు పోయినా ఏ వార్డుకు పోయినా నా శిలాఫలకాలలో అభివృద్ధి కొట్టొచ్చినట్లు కనపడతాయని వనమా తెలిపారు. 4 సార్లు ఎమ్మెల్యేగా , మంత్రిగా ఉండి సుమారు 20 వేల కోట్లతో కొత్తగూడం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గం అన్ని విధాలుగా తన హయంలోనే అభివృద్ధి చెందిందని నేను వేసిన రోడ్లమీద తిరుగుతూ , నేను కట్టించిన బ్రిడ్జిలపై నడుస్తూ , నేను అందించిన నీళ్లు తాగుతూ వనమా ఏం చేశాడని కొందరు కొత్త బిచ్చగాళ్ళు ప్రశ్నిస్తున్నారని, నేన ఆదినుండి ప్రజాసేవలో ఉన్నానని, కొత్తగూడెం నియోజక అభివృద్ధి కొరకు నేను చేయని పనంటూ ఏమీ లేదని, చివరి రక్తం బొట్టు వరకు ప్రజాసేవలోనే వుంటానని 2లో..



## అభివృద్ధి ఏదని అడిగితే విమర్శలా...

ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కాంగ్రెస్ కృషి
విమర్శించే ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలి
నిరుద్యోగ నిరసన ర్యాలీ విజవంతం
చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు
విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్
అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్

**ఖమ్మం, ఏప్రిల్ 25(మనం బ్యూరో) :** కాంగ్రెస్ చేసిన కృషితో నేడు పదవులు అనుభవిస్తున్న బీఆర్ఎస్ నేతలు తమ పార్టీని విమర్శించడం సిగ్గుచేటని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆరోపించారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా సోమవారం జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేసిన నిరుద్యోగ యువతకు, అభిమానులకు, కార్యకర్తలకు, ట్రాఫిక్ ఇబ్బందులను కంట్రోల్ చేసిన పోలీస్ వారికి, సహకరించిన వాహన దారులకు అన్ని అనుబంధ సంఘాల నాయకులకు, తగు కవరేజీ ఇప్పించిన ప్రింట్ మరియు పత్రికా విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మంలో జరిగిన నిరుద్యోగ నిరసన ర్యాలీ మిగతా జిల్లాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు.అంతే కాకుండా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క 400 కిలోమీటర్ల పాదయాత్ర విజవంతంగా పూర్తి చేసినందుకు విక్రమార్క గారికి కృతజ్ఞతలు తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క చేస్తున్న పోరాటానికి వస్తున్న మద్దతు చూసి ఓర్వలేక జిల్లాలో బీఆర్ఎస్ నేతలు 2లో..



# చీమలపాడు బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా

## – అందచేసిన మంత్రి పువ్వాడ

## – ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా

**ఖమ్మం, ఏప్రిల్ 25 (మనం బ్యూరో) :** చీమలపాడు ప్రమాద బాధిత కుటుంబాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో మంత్రి చీమలపాడు ప్రమాద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఎక్స్ గ్రేషియా అందించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమన్నారు. సంఘటన జరిగిన సమయంలో అందరిని సమన్వయం చేసుకొని, మరణించిన వారి కుటుంబాలకు రూ. 10 లక్షలు, గాయపడిన వారికి రూ. 2.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించినట్లు, మరుసటి రోజు మంత్రి కేటీఆర్ గాయపడిన వారిని హైదరాబాద్ నిమ్స్ లో పరామర్శించి, ప్రకటించిన ఎక్స్ గ్రేషియా త్వరగా అందించాలని తెలిపినట్లు ఆయన అన్నారు. చనిపోయిన కుటుంబాల వారికి చీమలపాడు నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తామని, గాయపడిన వారికి ప్రభుత్వం తరపున అండగా ఉంటామని అన్నారు. అంగవైకల్యం పొందిన వారికి ఆరోగ్యవంతులైన తర్వాత కృత్రిమ కాళ్ళు అందిస్తామని, వారి జీవనోపాధి దెబ్బతినకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది చేకూరుస్తామని ఆయన తెలిపారు. బాధిత కుటుంబాల పిల్లలకు వారు అడిగిన చోట రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేరుస్తామని , అన్ని వేళల సమిష్టిగా సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ప్రమాదంలో 4 గురు మృతిచెందినట్లు, 5 గురు తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. ఎక్కడ ప్రమాదం జరిగిన వారిపై ఆధారపడ్డ కుటుంబాలకు రూ. 4 లక్షల వరకు ఎక్స్ గ్రేషియా వస్తుందని, మంత్రి ప్రత్యేక చొరవతో మరణించిన వారి కుటుంబాలకు రూ. 10 లక్షలు, గాయపడిన వారికి రూ. 2.5 లక్షలు మంజూరు అయినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వం ద్వారా బాధిత కుటుంబాలకు సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా రైతు బంధు సమితి కన్వీనర్ ఎన్. వెంకటేశ్వర రావు, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, సింగరేణి మండల తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిపి మాలోతు శకుంతల, చీమలపాడు గ్రామ సర్పంచ్ కిషోర్, అధికారులు, బాధిత కుటుంబాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో కేసీఆర్‌ను మించిన నాయకుడు లేడు

(మొదటి పేజీ తరువాయి) వనమా తెలిపారు.

**అభివృద్ధి అంటే కేసీఆర్:– తుమ్మల**

అనంతరం మాజీమంత్రి సీనియర్ నాయకులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, దేశంలో 24 గంటలు కరెంటు ఇచ్చేది కేవలం తెలంగాణ ప్రభుత్వమేనని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వేలాది కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించుకోవడం జరుగుతుందని, మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి మంచినీళ్లు ఇచ్చే ప్రభుత్వం కూడా దేశంలో కేవలం తెలంగాణనేనని, ప్రతి జిల్లాకు సమీకృత జిల్లా అధికారుల కార్యాలయాలు నిర్మించిన ఘనత కూడా కేసీఆర్ దేనని, ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్న ఘనత కూడా సీఎం కేసీఆర్ దేనని తుమ్మల వ్యాఖ్యానించారు.

**కేంద్రం కుట్రలను ఎండగట్టాలి ఎంపి నామా :–**

రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ప్రజా క్షేత్రంలో కార్యోన్ముఖులై కదం తొక్కి, కేంద్రం కుట్రలను ఎండగట్టాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కొత్తగూడెం లో మంగళవారం జరిగిన పార్టీ ప్రతినిధుల సమావేశంలో ఎంపీ నామ మాట్లాడారు. తెలంగాణా లో కేసీఆర్ నాయకత్వంలో రైతు రాజ్యం పరిఢవిల్లుతుందని పేర్కొన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు తెలంగాణా లో అమలు జరుగుతున్నాయి కాబట్టే పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఒరిస్సా, కర్ణాటక ప్రజలు తెలంగాణా మోడల్ అభివృద్ధిని కోరుకుంటున్నారని అన్నారు. రైతు బంధు, ఉచిత విద్యుత్ వంటి పథకాలను దేశ వ్యాప్తంగా అమలు చేయాలని పార్లమెంట్ సాక్షిగా డిమాండ్ చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రాల నుంచి పన్నుల రూపంలో పెద్ద ఎత్తున వసూలు చేసి, పావలా వంతు కూడా తిరిగి ఇవ్వడం లేదని అన్నారు. వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి సంబంధించి రూ.1350 కోట్లను కేంద్రం ఎగవేసిందని అన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టు లు ఇవ్వడం లేదని, రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం రావాల్సిన వాటిని ఇవ్వకుండా కేంద్రం కుట్రలు చేస్తుందని దుయ్యబట్టారు. పార్లమెంట్ లో రాష్ట్రం గురించి మాట్లాడడం చేతగాని వాళ్ళు ఇక్కడకు వచ్చి మాయ మాటలు చెబుతున్నారని, ప్రజలు తిప్పికొట్టాలని అన్నారు. సింగరేణిని ప్రైవేటీకరణ చేసేందుకు చేస్తున్న కుట్రలను బీఆర్ఎస్ అడ్డుకుంటుందని, సింగరేణి ని కాపాడుకొని తీరుతామని నామ స్పష్టం చేశారు. ఈ ఆత్మీయ సమావేశంలో వనమా రాఘవేందర్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, జెడ్పీటీసీ బరపాటి వాసుదేవరావు, ఎంపిపి లు బాదావత్ శాంతి, మడివి సరస్వతి, బుక్య సోనా, మార్కెట్ కమిటీ చైర్మన్ భుఖ్య రాంబాబు, నాయకులు ఎంఎ రజాక్, కాసుల వెంకట్, జేవీఎస్ చౌదరి, భీమా శ్రీధర్, రావి రాంబాబు, యూసుఫ్,మసూద్, సుందర్ రాజ్, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, పెద్దమ్మ గుడి చైర్మన్ మహిపతి రామలింగం, మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, ఉమర్, పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి, ఎస్వీఆర్ కే ఆచార్యులు, పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ్, టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు సంకుబాపనా అనుదీప్, దిశా కమిటీ సభ్యులు పరంజ్యోతి రావు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, డైరెక్టర్లు, టీబీజీకేస్ నాయకులు, వివిధ కమిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్లు, బిఆర్ఎస్ పార్టీ వివిధ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, మరియు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి ఏదని అడిగితే విమర్శలా...

(మొదటి పేజీ తరువాయి)

ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని,ఇప్పుడున్న ప్రజా ప్రతినిధుల్లో ఏ ఒక్కరిది కాంగ్రెస్ ని విమర్శించే స్థాయి కాదని ఆ అర్హత కూడా లేదని స్పష్టం చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కాంగ్రెస్ చేసిన కృషి అని అభిప్రాయపడ్డారు. ఎంతోమంది ఆత్మ బలిదానాల త్యాగాల ఫలితాలతో సోనియమ్మ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే నేడు అలాంటి పార్టీపై అవాకులు చెవాకులు పేలడం దురదృష్టకరమని అన్నారు. బీఆర్ఎస్ ఎజెండా సంక్షేమమే అని చెబుతున్న బీఆర్ఎస్ నేతలకు సంక్షేమం గురించి తెలుసా అని ప్రశ్నించారు. రోడ్ల పొంటి కలర్ఫుల్ వాల్ పెయింట్ లతో, వీధి దీపాలతో సంక్షేమం సాధించినట్టా అని ఎద్దేవా చేశారు. రైతులను నిరుద్యోగులను మోసం చేస్తూ 8 ఏళ్ల కాలం గడిపారని ఆరోపించారు. రైతుబంధుతో ఎవరు ఎక్కువ లబ్ది పొందుతున్నారు బీఆర్ఎస్ నేతలు ఆలోచించాలని అన్నారు. రైతుబంధు ఇస్తూ పంట నష్టపరిహారం పక్కన పడేసారని, పంటలకు ఇన్సూరెన్స్ లేకుండా చేశారని అన్నారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతుంటే బీఆర్ఎస్ నేతలు ఆత్మీయ సమ్మేళనాలతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని తామే అభివృద్ధి చేశామని చెప్పుకోవడం హాస్యస్పదంగా ఉందని అన్నారు. నిరుద్యోగ నిరసన ర్యాలీకి వచ్చిన స్పందన చూసి టిఆర్ఎస్ నేతలకు మింగుడు పడడం లేదని అందుకే పని కట్టుకొని కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారని హితవు పలికారు. యెనిమిది ఏండ్ల లో చేసిన అభివృద్ధి ఏది అని అడిగితే అర్థం లేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, టీపీసీసీ ఉపాధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరావు, పి సి సి సభ్యులు రాయల నాగేశ్వరావు, జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మిక్కిలినేని నరేందర్, ముస్తఫ, పల్లెబోయిన చంద్రం,ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో షి టీమ్స్,భరోసా కేంద్రాన్ని సందర్శించిన ఎస్పీ



**మహబూబాబాద్, ఏప్రిల్ 25 (మనం ప్రతినిధి):** మహిళా భద్రత కోసం ఏర్పాటు చేసిన షి టీమ్స్, బరోసా సెంటర్‌ను మంగళవారం ఎస్పీ శరత్ చంద్ర పవార్ సందర్శించారు. అనంతరం షీ టీమ్స్ మరియు బరోసా సెంటర్ అధికారులు, సిబ్బంది తో మాట్లాడి ఫైల్స్ ,రికార్డ్స్ పరిశీలించారు.షి టీమ్స్ సిబ్బంది మహిళా భద్రత ఇతర అంశాల పై అవగాహన కల్పించేందుకు అన్ని మండలాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. బరోసా సెంటర్ లోని సిబ్బందితో మాట్లాడి వారు చేసే పనిని తెలుసుకున్నారు.కేంద్రం ఎలా పనిచేస్తుంది, బాలల కోర్టు, బాధితులకు కౌన్సిలింగ్, ఒకేచోట వైద్య, న్యాయ సలహాలు ఎలా అందిస్తున్నారు, పునరా వాసం కోసం తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసు కున్నారు. విధులు నిర్వహణ పట్ల అలసత్వం వహించరా దన్నారు. విధి నిర్వహణలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో షి టీమ్స్ ఇంఛార్జి సిఐ రవి కుమార్,టౌన్ సిఐ సతీష్, ఎస్.బీ సీఐ ఫనిదర్, షి టీమ్స్ అర్.ఎస్.ఐ సునంద, దీపికా బరోసా ఇంఛార్జి ఎస్ఐ, ఏఎస్ఐ ఆనందం,సిహెచ్ జ్యోస్న సెంట్రల్ కోఆర్డినేటర్,సాహిత్య లీగల్ సపోర్టు ,జయశ్రీ సపోర్టు,పార్వతి ఏఎన్ఎం రేణుక, డేటా ఎంట్రీ ఆపరేటర్,మౌనిక రిసిపేషనిస్ట్ పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## – మండల వ్యాప్తంగా రెపరెపలాడిన గులాబీ జెండాలు



**గార్ల, ఏప్రిల్ 25 (మనం న్యూస్):** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆదేశానుసారం మంగళవారం మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు తొలుత గార్ల మండల కేంద్రంలోని స్థానిక బస్ స్టేషన్ సమీపంలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆవిర్భావ వేడుకకు హాజరైన కార్యకర్తలకు మిఠాయిలను పంపించేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేకూరుతుందని పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందుతున్నాయని వెల్లడించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం సీఎం కెసిఆర్ చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మూడు శివాజీ చౌహన్ రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శీలం శెట్టి రమేష్ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్ బాబా గార్ల పట్టణ అధ్యక్షులు గాజులు గణేష్ ఆత్మ కమిటీ సభ్యులు మందన పు భాస్కర్ తోట కొండలరావు మండల ప్రజా ప్రతినిధులు నాయకులు సర్పంచులు పాల్గొన్నారు.

# ఆదిశంకరాచార్య జయంతి ఉత్సవాలు



**ఖమ్మం, ఏప్రిల్ 25(మనం న్యూస్) :** జగద్గురువులు బ్రహ్మశ్రీ ఆదిశంకరాచార్య భగవత్ పాదుల వారి జయంతి మహోత్సవాలు ఖమ్మం జిల్లా విశ్వ బ్రాహ్మణఅర్చక పురోహిత సంఘం అధ్యక్షులు దోనోజు పరిపూర్ణాచార్యులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండోజు నాగార్జునాచార్యులు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగోజు సతీష్ ఆచార్యులు, సహాయ కార్యదర్శి అనసూరి విష్ణు కిరణ్ శర్మ, కోశాధికారి కాపర్తి వీరాచారి, కార్యవర్గ సభ్యులు కొమరగిరి పూర్ణాచార్యులు, పురోహిత సభ్యులు, వేద విద్యార్థులు పాల్గొని పూజలు నిర్వహించారు.

## ' ఆపరేషన్ చేయూత ' కార్యక్రమం ద్వారా జనజీవన స్రవంతిలోకి మావోయిస్టులు

### – భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 25 (మనం ప్రతినిధి) :**
నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం – తూర్పు గోదావరి డివిజన్ మణుగూరు ఎల్ఓఎస్ ( మణుగూరు పాల్వంచ ఏరియా కమిటీ ) సభ్యుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు 89 బెటాలియన్ సిఆర్పిఎఫ్ మరియు 141 బెటాలియన్ సిఆర్పిఎఫ్ అధికారులు ఏదుట లొంగిపోయారని ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన మావోయిస్ట్ పార్టీ సభ్యుడి వివరాలను మంగళవారం మీడియాకు ఎస్పీ వివరించారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం, గాజులగట్టు గ్రామం, పట్టిమీది గుంపుకు చెందిన సంగేపు మహేశ్ అలియాస్ సుధీర్ అలియాస్ అశోక్ అలియాస్ రంజిత్ (30) 2012 నుండి 2022 వరకు మిలిషియా సభ్యుడి నుండి, దళ సభ్యుడిగా భద్రాద్రి కొత్తగూడెం తూర్పు గోదావరి డివిజన్ మణుగూరు ఎల్ఓఎస్ ( మణుగూరు– పాల్వంచ ఏరియా కమిటీ ) లో పనిచేస్తున్నాడని, ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు నిషేధిత సిపిఐ మావోయిస్ట్ పార్టీలో దళ సభ్యులుగా పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులను పిలిచి చర్ల పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించిన నేపథ్యంలో, కౌన్సిలింగ్ వలన ప్రభావితుడైన సంగేపు మహేశ్ అలియాస్ సుధీర్ అలియాస్ అశోక్ అలియాస్ రంజిత్ తన కుటుంబ సభ్యులతో కలిసి పోలీసు అధికారుల ఎదుట లొంగిపోయినట్లు ఎస్పీ తెలిపారు.

సరిహద్దు ఏజెన్సీ గ్రామాల్లో ఇంటికి ఒకరిని మావోయిస్ట్ పార్టీలో చేర్చాలని మావోయిస్టులు ఆదివాసీలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, మావోయిస్ట్ పార్టీలో బలవంతంగా చేర్చుకుని వివిద ఆకృత్యాలకు / విధ్వంసకర చర్యలకు పాల్పడేటట్లు చేస్తున్నారని ఎస్పీ తెలిపారు. మావోయిస్ట్ పార్టీ నాయకుల వేదింపులు భరించలేక లొంగిపోవడానికి సిద్ధంగా ఉన్నారని ఎస్పీ తెలిపారు . ఇటీవల జిల్లా పోలీసులు ఏర్పాటు చేసిన ఆపరేషన్ చేయూత ' ద్వారా కౌన్సిలింగ్ కు హాజరయిన కుటుంబసభ్యులు మావోయిస్ట్ పార్టీ దళ సభ్యులుగా పనిచేస్తున్న వారిని బయటకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని, ఇందులో భాగంగానే మంగళవారం సంగేపు మహేశ్ సుధీర్ లొంగిపోయాడని ఎస్పీ తెలిపారు. మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న దళనాయకులు దళసభ్యులు గత కొంతకాలంగా పార్టీ విధానాలు సిద్ధాంతాలు నచ్చక సాధారణ జీవితం గడపడానికి లొంగిపోతున్నారని, అదేవిధంగా ముఖ్యమైన నాయకులు దళసభ్యులు అరెస్ట్ కావడం జరిగిందని, వరుస లొంగుబాట్లు అరెస్టులతో తెలంగాణలో మావోయిస్టు పార్టీ దిక్కుతోచని స్థితిలో అంతర్మదనంలో పడిందని ఎస్పీ డాక్టర్ వినీత్ జి స్పష్టం చేశారు. అనేకమంది దళ సభ్యులు , దళ నాయకులు ముఖ్యంగా దళంలో పనిచేస్తున్న యువ నాయకులు దళసభ్యులు అజ్ఞాతాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలవడానికి నిర్ణయించుకుంటున్నారని, అజ్ఞాతంలోనికి వెళ్లిన మావోయిస్టు పార్టీ నూతన కేడర్ సభ్యులు మావోయిస్టు పార్టీ నాయకులు చెప్తున్న మోసపూరిత మాటలు, ఉనికి కాపాడుకోవడానికి చేస్తున్న చర్యలు, మావోయిస్టు పార్టీ వలన ఏజెన్సీ ప్రాంతానికి జరుగుతున్న నష్టం పట్ల విసుగుచేంది , ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై మావోయిస్టు పార్టీని విడిచి రావడానికి సముఖంగా ఉన్నారని ఎస్పీ తెలిపారు. కానీ మావోయిస్టు అగ్ర నాయకులు లొంగిపోవాలని నిర్ణయించుకున్న దళసభ్యులను వేరే ప్రాంతాలకు బదిలీ చేయడం , దళం నుండి పారిపోయిన వారిని తిరిగి పట్టుకొని వేధించడం వంటి దుశ్చర్యలకు పాల్పడుతూ తమ స్వార్థ ప్రయోజనాల కోసం మావోయిస్టు పార్టీ ఉనికిని కాపాడుకోవడం కోసం అనేక ఆకృత్యాలకు పాల్పడుతున్నారని ఎస్పీ పేర్కొన్నారు.

గత కొంత కాలంగా నిషేధిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ ఆదివాసి ప్రజలలో ఆధరణ , నమ్మకం కోల్పోయి ఛత్తీస్ ఘడ్ ప్రాంతానికి మాత్రమే పరిమితమైందని, కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా కమిటీలను ఏర్పాటు చేసి బలవంతపు వసూల్లే లక్ష్యంగా పనిచేస్తూ , ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని అమాయకపు ఆదివాసీలను బయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఎస్పీ డాక్టర్ వినీత్ జి తెలిపారు. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే దళ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గాని , స్వయంగా గాని తమ దగ్గరలో గల పోలీసు స్టేషన్ లో లేదా జిల్లా ఉన్న తాధికారుల వద్ద గాని సంప్రదించాలని, లొంగిపోయే దళ సభ్యులకు జీవనోపాధి , పునరావాసం కల్పించడం కోసం ప్రభుత్వం తరుపున అందవలసిన అన్నీ రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని ఎస్పీ డాక్టర్ వినీత్ జి తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఓఎస్డీ టి.సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ , 141 బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ కమల్ వీర్ యాదవ్, 81 బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ సునీల్ కుమార్,చర్ల సిఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ

**తల్లాడ, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :**
తల్లాడ మండల పరిధిలో అన్నారు గూడెం గ్రామంలో మంగళవారం తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు అన్నారుగూడెంలో ఇప్పటికీ 90 శాతం పైగా సిసి రోడ్ల నిర్మాణం పూర్తయిందని అన్ని రోడ్లు మూడు నెలల్లో పూర్తి అవుతాయని అన్నారు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో మండలం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గెలుపు కోసం కార్యకర్తలు అందరూ కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు కోవెల కృష్ణయ్య దొడ్డ చిన్న శ్రీనివాసరావు మారెళ్ళ దేవేంద్ర దుగ్గినేని సత్యనారాయణ



తాలూరి బుల్లి రాములు పావురాల కృష్ణయ్య ఎస్ కే జానీ ముచింతల నరసింహారావు ఇస్నేపల్లి శ్రీనివాసరావు స్టాలిన్ బసవయ్య మదర్ ఎస్ కే నాగు గ్రామానికి చెందిన కార్యకర్తలు హాజరు అయినారు

## బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు హాజరైన ఎంపీపీ శ్రీనివాసరావు

**తల్లాడ, ఏప్రిల్ 25 (మనం న్యూస్):**
రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు,టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం స్థానిక శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన సత్తుపల్లిలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభ ఐదు మండలాల ముఖ్య ప్రతినిధులతో మంగళవారం నిర్వహించారు ఈకార్యక్రమానికి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య తల్లాడ, కల్లూరు,పెనుబల్లి,సత్తుపల్లి, వేంసూరు మండలాల నుండి నియోజకవర్గ స్థాయి ముఖ్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించగా తల్లాడ మండలం నుండి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై పార్టీ యొక్క ఆవిర్భావ అవసరతను తెలియజేశారు రానున్న రోజుల్లో ఎమ్మెల్యే సూచనల మేరకు ప్రజా క్షేత్రంలో పనిచేసి ప్రజా అవసరతలను తీర్చాలని అందుకు ప్రతి ఒక్కరం కృత నిచ్చీయులమై ఉండాలని ఈ



సందర్భంగాఆయనప్రతినిధులను కోరారు ఈ కార్యక్రమంకు తల్లాడ మండలం నుండి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జెడ్పిటిసి దిరిశాల ప్రమీల, పార్టీ ప్రెసిడెంట్ వీరమోహన్ రెడ్డి,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట లాల్,వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు,సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం కోటిరెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు...

## 9వ రోజు కొనసాగుతున్న గ్రామ దీపికల ధర్నా



**చర్ల, ఏప్రిల్ 25 (మనం న్యూస్):** చర్ల మండలంలో ఐకెపి గ్రామ దీపికల సమ్మె తొమ్మిదో రోజు చేరుకుంది. . మంగళవారం నాడు గ్రామ దీపికలు కళ్ళకి నల్లటి గంతలు కట్టుకొని సమ్మెలో పాల్గొన్నారు .దీర్ఘకాలంగా ఐకెపి గ్రామ దీపికల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు . వారికి మద్దతుగా ఆశ వర్కర్ల యూనియన్ మద్దతు తెలిపారు.

## అన్నారుగూడెంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ వేడుకలు



**తల్లాడ, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** తల్లాడ మండల పరిధిలో అన్నార్ గూడెంలో బి ఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు నేతృత్వంలో గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్తలు ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కోవెల కృష్ణయ్య పార్టీ జెండాను ఎగరవేశారు అనంతరం స్వీట్లు పంపిణీ చేసి మూడవసారి కూడా కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు కోవెల కిష్టయ్య మారెళ్ళ దేవేంద్ర దుగ్గినేని సత్యనారాయణ తాలూరి బుల్లి రాములు పావురాల కృష్ణయ్య ఎస్కే జానీ ఎస్కే నాగుల్ మీరా ఎస్ కే హుస్సేన్ ముచ్చింతల నరసింహారావు మదర్ బసవయ్య స్టాలిన్ కొత్తూరు శీను తదితరులు ఉన్నారు

## హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి, సంక్షేమ పథకాలు అమలు చేయాలి : సీఐటీయూ

### – ఈనెల 29న చలో హైదరాబాద్ లేబర్ కమిషనర్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి




**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :**
స్థానిక సిఐటియు సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యం లో వివిధ రంగాల్లో పనిచేస్తున్న హమాలీలకు భవన నిర్మాణ కార్మికులకు ఏర్పాటు చేసిన విధం గా వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి సంక్షేమ పథకాల అమలు చేయాలని సిఐటియు నాయకులు మోరంపూడి పాండురంగారావు, కొలికపోగు సర్వేశ్వరరావు లు మాట్లాడుతూ 50ఏళ్ల నిండిన హమాలీ కార్మికులకు నెలకు 10 వేలు చొప్పున పింఛను ఇవ్వాలని, ఐఎల్ఓ చట్ట ప్రకారం 50 కేజీ లకు మించి బరువులు మోయించ కూడదని వున్నప్పటికీ ఎక్కడ చూసినా 70 కేజీ ల బరువు మోయిస్తు కార్మికుల అనారోగ్యానికి గురి అయితే పాలకులు బాధ్యత వహించడం లేదని అన్నారు. ఐకేపీ, సహకార సంఘాల కొనుగోలు కేంద్రాల వద్ద పని చేసే హమాలీలకు త్రాగునీరు, మరుగుదొడ్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్ లు, టెంట్ లు ఏర్పాటు చేయాలని, మాస్క్ లు ఇవ్వాలని, రైతుల నుండి కాకుండా నేరుగా ఆయా సంస్థలే హమాలీల కాటా కూలీ డబ్బులు ఇవ్వాలని, తాడు(మోకు) మామూలు ఇవ్వాలని, పని చేసిన రోజే, ఆ రోజు కాటా కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో వలి, వెంకటేశ్వరరావు, చంద్రం, రామకృష్ణ, బాబు, జిలాని, సైదా, రవి ,వెంకట్రావు, బుడే, భాష ,కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలు పట్టిష్టమైన నాయకత్వాన్ని కోరుకుంటున్నారు

- వచ్చే ఎన్నికలలో విజయం బి ఆర్ ఎస్ దే
- గులాబీ సైనికులఅంతా ఒకే కుటుంబం
- కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఖరిని తిప్పికొడదాం
- బీఆర్ఎస్ ప్లీనరీలో ప్రభుత్వ విప్ రేగా



**మణుగూరు, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** భారత రాష్ట్ర సమితి పార్టీ పినపాక నియోజకవర్గం ప్లీనరీ సమావేశంలో సీఎం కేసీఆర్ కి ధన్యవాదాలు తెలుపుతూ పలు తీర్మానాలు ప్రవేశపెట్టిన... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు , తో పాటు పాల్గొన్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదురుగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బి ఆర్ ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ , పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పినపాక నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ప్రతినిధుల ప్లీనరీ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రేగా కాంతారావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తొలిత గులాబీ జెండాను ఆవిష్కరించడం జరిగింది, అలాగే సభలో అమరవీరులకు సూచించగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ తెలంగాణలో పటిష్టమైన నాయకత్వాన్ని ప్రజలు ఆశయ సాధన కోసం పనిచేసే పార్టీని మాత్రమే ప్రజలు కోరుకుంటున్నారని, ఈ అర్హతలు బి ఆర్ ఎస్ కు తప్ప ఏ పార్టీకి లేవని పేర్కొన్నారు, ఆది నుంచి నేటి వరకు క్రమశిక్షణ గల పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అన్నారు, రాజకీయాలు కాదు అభివృద్ధి తమకు ముఖ్యమైన కోణాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ వెళ్తున్నారని, అందుకే అనేక రంగాలలో నిర్దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా నిలిచింది అన్నారు, బిజెపి పాలిత రాష్ట్రాలలో లేని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన ఘనత బి ఆర్ ఎస్ పార్టీకే దక్కుతున్నదని కొనియాడారు, కేంద్రంలో అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసినందుకు బిజెపిని నిలదీయాలి అన్నారు, దేశంలో మత చిచ్చు పెట్టి ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి బిజెపి ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దింపాలి అన్నారు, నియోజకవర్గాన్ని వందలాది కోట్ల రూపాయలు నిధులతో అభివృద్ధి చేస్తునా ్నమన్నారు, నాయకులు కార్యకర్తలు ఉత్సాహ ంతో పనిచేయాలని సూచించారు ఇంటింటా సంక్షేమ పథకాలను వివరించాల్సిన బాధ్యత ఉన్నదని సూచించారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో అవుతున్నాయి అన్నారు, 24 గంటలు ఉచిత కరెంటు రైతు బంధు రైతు బీమా కాళేశ్వరం ప్రాజెక్టు లు, వృద్ధులు వితంతువులు బీడీ కార్మికులు బోధ కార్మికులకు వంటి కార్యక్రమాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు, అదేవిధంగా గతంలో నేను పనిచేసినప్పుడు పినపాక నియోజకవర్గం మంజూరు చేసి రోడ్లు రహదారులను చాలా అభివృద్ధి చేశానని ఆయన గుర్తు చేశారు, ఏజెన్సీ ప్రాంతం వెనుకబడినప్పటికీ అన్ని రంగాలలో తన వంతు కృషిగా నిధులు మంజూరు చేశానని వారు తెలిపారు, సీఎం కేసీఆర్ నేతృత్వంలో ఈ తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాలను పార్టీ శ్రేణులు ప్రజలకు వివరించాలని వారు, వచ్చే ఎన్నికలలో పార్టీ ఘన విజయం సాధిస్తుందని అన్నారు.

# పెనగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 25 (మనం ప్రతినిధి) :** మంగళవారం చుంచుపల్లి మండలంలోని పెనగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కేంద్రంలో వైద్య సేవలను జిల్లా కలెక్టర్ అనుదీప్ ఆకస్మిక తనిఖీ చేశారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆరోగ్య మహిళా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల పరిధిలో ఆరోగ్య మహిళా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళా కేంద్రాల్లో ప్రత్యేక వైద్య సేవలు నిర్వహిస్తున్నామని మహిళలు వైద్య పరీక్షలు చేపించుకోవాలని చెప్పారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కేంద్రాల ద్వారా మహిళ ఆరోగ్యం – ఇంటికి సౌభాగ్యంమని చెప్పారు. వైద్య సేవలకు వచ్చిన. మహిళలతో ముకాముఖీ నిర్వహించారు. వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఉచితంగా చేపట్టిన ఇట్టి కార్యక్రమాన్ని అందరూ ఉపయోగించుకోవాలని చెప్పారు. ఇట్టి వైద్య సేవల సమాచారం మీ తోటి మహిళలకు అందరికీ తెలియజేయాలని సూచించారు. జిల్లాలోనే మొత్తం 31 పీహెచ్సీలలో 5 పీహెచ్సీలలో ప్రతి మంగళవారం మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వైద్య సేవల పట్ల.సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్ వైద్య సిబ్బందిని అభినందించారు. ప్రతి మంగళవారం పెనగడప పిహెచ్సిలో మహిళలకు డయాగ్నస్టిక్స్ , క్యాన్సర్ స్క్రీనింగ్ , సూక్ష్మ పోషక లోపాలు , మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, కుటుంబ నియంత్రణ సమస్యల నిర్వహణ , మెనోపాజ్ నిర్వహణ , లైంగిక వ్యాధుల నిర్వహణ , శరీర బరువు నిర్వహణ మొత్తం ఎనిమిది రకాల జబ్బులకు పరీక్షలు ప్రతి మంగళవారం నిర్వహించబడతాయని చెప్పారు. ఆరోగ్య కేంద్రాల లో వ్యాధి నిర్ధారణ తదుపరి వైద్య సేవలు కొరకు హైదరాబాద్ సిఫారసు చేయడం జరుగుతుందని చెప్పారు. సేవలు , ఉచిత వ్యాధి నిర్ధారణ పరీక్షలు , మందులు నిరంతరం రెఫెరల్ సౌకర్యం కలదని తెలిపారు. పీహెచ్సీలోని అన్ని గదులను పరిశీలించినారు . అనంతరం చికిత్స కోసం వచ్చిన మహిళలందరినీ పలకరించి ' ప్రతి మంగళవారం మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరం వివరాలు మీకు ఎలా తెలిసాయి ? అని అడగగా వారు గ్రామపంచాయతీ మైక్ ద్వారా ప్రచారం మరియు ఏఎన్ఎం, ఆశాల ద్వారా సమాచారం అందించారని తెలియ జేశారు . తదుపరి డీఎంఅండ్హెచ్ఓ, పీహెచ్సీ డాక్టర్ ను వైద్యపరీక్షలు ఎలా నిర్వహిస్తున్నారు, రిపోర్టులు ఏ విదంగా వస్తున్నాయి, యాప్ ఎలా చేస్తున్నారని అన్న అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంత రం పెనగడప సర్పంచ్ ను ఈ కార్యక్రమం ప్రతీ మంగళ వారం నిర్వహిస్తున్నట్లు తెలుసా అని అడుగగా...సర్పంచ్ తెలుసునని , గ్రామ పంచాయతీ పరిధిలో, చుట్టుపక్కల వారికి మైక్ ద్వారా సమాచారము అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ శిరీష , జిల్లా సంక్షేమ అధికారి లేనీనా, పెనగడప డాక్టర్ అంబ్రున్ నేహా , డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సుకృత , పిఓ ఎన్సిడి డాక్టర్ మణికంఠ రెడ్డి, తహసిల్దారు కృష్ణ ప్రసాద్ , సర్పంచ్ మాలోత్ కళావతి, ఎంపిడిఓ రమేష్ ఎంపీడీవో, ఎంపిఓ గుంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# విజయవంతమైన మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభ

- అనూహ్యంగా మండల గ్రామస్థాయి నుండి సభకు తరలివచ్చిన గులాబీ శ్రేణులు
- సభలో అందరి నాయకుల నోట ఒకటే మాట మధిర గడ్డపై గులాబీ జెండా వివరటమే వారి లక్ష్యం



**మధిర, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** మధిర నియోజకవర్గ కేంద్రం మధిర పట్టణంలో నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సభ జడ్పీ చైర్మన్, మధిర నియోజ కవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు అధ్యక్షతన సోమ వారం నిర్వహించారు. ఈ సభలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు , బొమ్మెర రామ్మూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సభలో జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ ఆదేశాలతో 119 నియోజకవర్గాలలో ఒకేరోజు సభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలి రావడం ఎంతో సంతోషకరమని అన్నారు. ముందుగా పార్టీ ఆవిర్భావం సందర్భంగా సభ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన పార్టీ జెండాను లింగాల కమల్ రాజు, కొండబాల కోటేశ్వరరావు ఆవిష్కరించారు అనంతరం సభను ప్రారంభించి అమర వీరుల కోసం రెండు నిముషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు. సభ ప్రారంభం లో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు అలానే పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకుల తో పలు తీర్మానాలు ప్రవేశపెట్టి పార్టీ శ్రేణుల హర్షద్వానాలతో వాటిని ఆమోదించారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , రాష్ట్ర సీడ్స్ కార్పోరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు , జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే అధికారం అని హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కేసీఆర్ ని స్పష్టం చేశారు. అలానే మధిర అసెంబ్లీ పై కూడా వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి పట్టకుండా తన స్వార్ధ రాజకీయాల కోసం మధిర ప్రజల ఓట్ల తో గెలిచి ఇక్కడ ప్రజలను గాలికి వదిలేసిన ప్రస్తుత ఎమ్మెల్యే భట్టి విక్రమార్క పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుందని రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు అభివృద్ధి, సంక్షేమం విషయంలో ఎమ్మెల్యే భట్టి విక్రమార్క అడ్డుపడ్డ ఆగకుండా కోట్లాది రూపాయలతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు నియోజకవర్గంలో మేము చేసిన అభివృద్ధి పనులు చూపించి ఓట్లు అడిగే దమ్ము మాకుందని మూడు సార్లు మధిర ప్రజల ఓట్లతో ఎమ్మెల్యే గా గెలిచిన భట్టి విక్రమార్క గారు మధిర కు ఎం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలను బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు అక్కడ ఏమి చేసేది లేదు కానీ ఇక్కడికి వచ్చి ప్రజలకు మాయమాటలు చెబుతారని అలాంటి వారికి ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పి కేసీఆర్ కి అండగా నిలవాలని అన్నారు. యావత్ దేశం మొత్తం కేసీఆర్ పాలన కోరుకుంటున్నట్లు వారు తెలిపారు ప్రధాని మోదీ పాలనలో దేశం వెనుకబాటుకు గురవుతుందన్నారు. ప్రభుత్వ సంస్థలన్నింటినీ కార్పొరేట్ వర్గాలకు అప్పగించి దేశ ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాంచంద్రరావు మృతదేహానికి నివాళులర్పించిన కోటా రాంబాబు



**మధిర, ఏప్రిల్ 25 (మనం న్యూస్ ):** మధిర పట్టణం లోని ప్రముఖ వ్యాపారవేత్త కొణతం రామచంద్రరావు కరెంట్ షాక్ తో మృతి చెందగా వారి పార్ధివదేహానికి ప్రముఖ వైద్యులు జిల్లా నాయకులు డా.కోట రాంబాబు నివాళులు అర్పించారు. వారి మృతికి గల వివరాలు అడిగి తెలుసుకొని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాంబాబు వెంట దేవిశెట్టి రంగారావు , యన్నం కోటేశ్వరరావు , యర్రగుంట రమేష్ తదితరులు ఉన్నారు.

# సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ సద్వినియోగంపై క్షేత్ర స్థాయిలో దృష్టి సారించాలి

- నకిలీ విత్తనాలు, ఎరువులతో ఎవరైనా రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదు
- బెస్ట్ పోలీస్ స్టేషన్ల పనితీరు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలి
- కానిస్టేబుల్ తుది పరీక్షలకు పకడ్బంది బందోబస్తు..
- నేరాల నియంత్రణకు ముమ్మరంగా పోలీస్ పెట్రోలింగ్..
- సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా వుండాలి
- నేర సమీక్ష సమావేశంలో సీపీ విష్ణు యస్. వారియర్



**ఖమ్మం, ఏప్రిల్ 25 (మనం బ్యూరో) :** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ట్రాక్ చేయడంలో సహాయపడే సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్ సేవలపై విస్తృత ప్రచారం చేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం నిర్వహించిన నేరసమీక్ష సమావేశంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల లాంఛనంగా ప్రారంభమైన (సిఇఐఆర్) సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని అధునిక టెక్నాలజీ అందుబాటులోకి వస్తాయని అన్నారు.నకిలీ విత్తనాలు, ఎరువులతో ఎవరైనా రైతులను మోసం చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. విత్తనాలు,ఎరువులు,పురుగు మందుల విక్రయాల్లో అక్రమాలను అడ్డుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో అన్నదాతలకు అండగా వుంటూ....నకిలీ దందాల కట్టడికి పోలీస్ వ్యవసాయ శాఖ సంయుక్త దాడులు నిర్వహించాలన్నారు.అక్రమ రవాణా మార్గాలపై దృష్టి పెట్టి నకిలీ, అధిక ధరలకు అంటగడుతున్న వారిపై నిఘా ముమ్మరం.. చేయాలని పోలీస్ అధికారుల సమావేశం దిశనిర్ధశం చేశారు.తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ నియామక మండలి, జేఎన్టీయూహెచ్ ఆద్వర్యంలో ఈనెల 30వ తేదీన 21 పరీక్ష కేంద్రాలలో నిర్వహించనున్న కానిస్టేబుల్ అభ్యర్థుల తుది రాత పరీక్షలకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా పోలీసు యంత్రాంగం పకడ్బందిగా బందోబస్తు, భద్రత ఏర్పాట్లు చేపట్టి విజయవంతం చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు.దేశంలో అత్యుత్తమమైన పోలీస్ స్టేషన్ల జాబితాలో స్దానం పొందిన మధిర రూరల్ ,వియం బంజారా పోలీస్ స్టేషన్ల పనితీరు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు.నేరాల నియంత్రణకు విజబుల్ పోలీసింగ్ తో పాటు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, అసాంఘిక కార్యకలాపాలపై, నేరస్తుల కదలికపై నిఘా ఉండాలన్నారు. జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం వాటిల్లకుండా, అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా అక్రమ రవాణా నిరోధించే ఉద్దేశంతో ప్రతి చోట క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు.సైబర్ నేరాలు, లోన్యాప్ మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కమిషనర్ సూచించారు.చాలా యాప్లు ఫోన్ ద్వారా రుణాలను అందిస్తాయి, అవసరమైన వ్యక్తులు వారి పరిచయాలను యాక్సెస్ చేయడానికి అనుమతిస్తారు. సులభమైన వాయిదాలు, వడ్డీలని నమ్మించినప్పటికీ అధిక వడ్డీ రేటును వసూలు చేస్తారు, ఎవరైనా తిరిగి చెల్లించడంలో విఫలమైనా, ఆలస్యం చేసినా సదరు కంపనీ ప్రతినిధులు రుణదాతకు సంబంధించిన కాంటాక్టందరినీ సంప్రదించడం, మెసేజ్ చేయడం ద్వారా వేధించడం ప్రారంభిస్తారని,ఈ క్రమంలోనే లోన్యాప్స్ నుంచి రుణాలు తీసుకున్న వారిని వేధింపులకు గురిచేయడంతో పాటు భయపెడుతూ అధికంగా వడ్డీ వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తాయని, ఇలాంటి వాటిపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



**భద్రాచలం, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా భద్రాచలం పట్టణంలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించి పలు కాలనీలలో పార్టీ జండా ఎగరవేయటం జరిగింది అనంతరం నియోజకవర్గ ప్రతినిధులు, కార్యకర్తలుతో సమావేశము నిర్వహించిన నియోజకవర్గ ఇంచార్జీ బాలసాని లక్ష్మీనారాయణ. ముఖ్యమంత్రి కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యువ నేత కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సమావేశ నిర్వహణ కార్యక్రమాల్లో భాగంగా నేడు భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ బాలసాని.లక్ష్మీనారాయణ బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల సమావేశంలో పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి, నియోజకవర్గాలలో పార్టీ ఘన విజయానికి నాయకులు, కార్యకర్తలు నిర్వహించాల్సిన నిర్వహణ కార్యక్రమాలను వారు వివరించారు. కార్యకర్తలు నాయకులు ఎటువంటి అభద్ర భావానికి లోనవ్వాల్సిన అవసరం లేదని నియోజకవర్గ ఇంచార్జీ గా పార్టీ కార్యకర్తలకు అవసరమైన ఏ సమస్యలనైనా తమ దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవచ్చని, జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ,జిల్లా అధ్యక్షులు రేగా. కాంతరవు సహకారంతో జిల్లాలోని భద్రాచలం నియోజకవర్గాన్ని గెలిపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గంలోని 5మండలంలోని అధ్యక్ష,కార్యదర్సులు, జడ్పిటిసి ఎంపీటీసీలు లు,ముఖ్యనాయకులు, సోషల్ మీడియా నాయకులు,యూత్ నాయకులు,అనుబంధ సంఘ నాయకులు,మహిళ నాయకులు,కార్యకర్తలు, పార్టీ అభిమానులు ,భద్రాచలం నియోజకవర్గం ముఖ్య నాయకులు, చైర్మెన్ లు, వివిధ ప్రజాప్రతినిధులు మరియు వార్డు మెంబర్ లు, పాల్గొన్నారు.

# పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని గోళ్లపాడు,పొన్నెకల్లు గ్రామాల్లో మంగళవారం తమ్మినేని పర్యటించి తడిసిన ధాన్యాన్ని, నష్టపోయిన పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి మామిడి తోటలకు 50 వేలు,వరి పంటకు 30 వేలు,మొక్కజొన్న రైతులకు ఎకరానికి 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ విషయమై ముఖ్యమంత్రి కేసీఆర్ ను స్వయంగా కలిసి రైతుల బాధలను వివరిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బండి రమేష్,ఉరడీ సుదర్శన్ రెడ్డి,నంద్ర ప్రసాద్,తోట పెద్ద వెంకట రెడ్డి,వరగాని మోహన్ రావు,వీరయ్య,యండపల్లి వెంకటరామయ్య, కొప్పుల రామయ్య, వుచ్చకాయల నాగేశ్వరరావు,కొండం కరుణాకర్,చామకూరి రత్నం,వడ్లమూడి నాగేశ్వరరావు,కారంమంచి గురవయ్య,కొప్పుల ఉపేందర్,సిలువేరు బాబు,నూతలపాటి రామారావు,కొల్లిపాక ఉపేందర్,కోటి నాగేశ్వరరావు,కొలిపాక



రాజు,జి.బుచ్చి రాములు,కొత్త దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదో రోజుకు చేరిన దీక్ష..

- కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేసిన వివోఏలు..



**కరకగూడెం, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** ఐకెపి వివోఎ ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం కొనసాగుతున్న సమ్మె ప్రభుత్వం స్పందించే వరకు నిరవధిక సమ్మె తొమ్మిదో రోజుకు చేరింది. తొమ్మిదో రోజున కళ్ళకు గంతలు కట్టుకొని తమ నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలు పరిష్కారం కోసం గతంలోనే అనేక వినతి పత్రాలు టోకెన్ సమ్మెలు చేసి ప్రభుత్వానికి నివేదించిన పట్టించుకోని పక్షంలో సమ్మె చేయాల్సి వచ్చిందని ఈ సమ్మె నిరవధికంగా ప్రభుత్వం స్పందించే వరకు జరుగుతుందని ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని వారు హెచ్చరించారు ఐకెపి వివోఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, 10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతి నెల వేతనాలు విడుదల చేయాలని, అర్హులైన సిసిలుగా ప్రమోషన్ కల్పించాలని, వివిధ డిమాండ్స్ పై నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో ఐకెపి వివోఏలు రమాదేవి, వెంకన్న ,పాపారావు,లావణ్య ,లక్ష్మీనారాయణ, సత్యవతి, సారక్క, సునీత, పద్మ, పాపారావు, నరసింహారావు, ముత్తయ్య, మల్లయ్య, గోపాలరావు, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కూలి కోసం వెళ్తూ.... అనంత లోకాలకు...



**కల్లూరు, ఏప్రిల్ 25 (మనం న్యూస్):** రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబాలు. రోజువారి పనులే కుటుంబ పోషణ. బుక్కెడు బువ్వ కోసం ఆమడ దూరం ప్రయాణం. ఏ క్షణం ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. బ్రతుకుదెరువు కోసం వెళ్లిన మనిషి తిరిగి క్షేమంగా ఇంటికి చేరుతుందో లేదోనని కుటుంబ సభ్యుల్లో ఆందోళన. అయినా తప్పని పరిస్థితి కుటుంబ పోషణ, పిల్లల భవిష్యత్తు, నిత్యవసర వస్తువుల అవసరాలతో ఆర్థిక స్థితిగతులను ఎదుర్కొనేందుకు నిరంతరం జీవన పోరాటం. ఇవాళ సామాన్యుల జీవితాల్లో వెలుగు చూస్తున్న నిత్య జీవిత సత్యాలు. ప్రతిరోజు వెళ్లిన విధంగానే పనికి వెళ్లి, తిరిగిరాని అనంత లోకాలకు వెళ్లడంతో కుటుంబాలు చిన్నాభిన్నమై కోలుకోలేని ఆగాదంలోకి నెట్టివేయబడుతున్నారు. మరణించిన వ్యక్తుల కుటుంబాల్లో ఆర్థిక సంక్షోభం ప్రళయ తాండవం చేస్తుంటే, బ్రతికుండి క్షతగ్రాతులుగా, అంగవైకల్యంతో కుటుంబానికి ఆసటగా నిలబడవలసిన వ్యక్తి బ్రతికినంత కాలం అదే కుటుంబం పై ఆధారపడుతూ క్షణక్షణం నరకం అనుభవిస్తున్న ఘటనలు కోకొల్లలు. మండలంలో ఇటువంటి ఘటనలు జరిగి అస్తవ్యస్తమైన కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. మంగళవారం ఉదయం మండల పరిధిలో గల అంబేడ్కర్ నగర్ కాలనీకి చెందిన రోజువారీ మహిళా కూలీలు ఆటోలో కూలి పనులకు వెళుతుండగా ఏన్కూరు సమీపం పెట్రోల్ బంక్ లో ఆయిల్ కొట్టించుకొని బయటికి వస్తుండగా కొత్తగూడెం వైపు నుంచి లారీ నీ ఓవర్ టేక్ చేస్తూ అతివేగంగా వస్తున్న కారు కూలీల ఆటోని ఢీ కొట్టడంతో ఇద్దరు మహిళా కూలీలు బీరవల్లి వెంకటమ్మ (45), వేము వరమ్మ(47) మృతి చెందారు.ఆటో డ్రైవర్ అలవాల నాగరాజు (33 ), మరొక మహిళ మేకల సువార్తమ్మ(42) పరిస్థితి విషమంగా ఉంది. మరికొందరికి గాయాలు అయ్యాయి.ఈ ఘటనతో అంబేడ్కర్ నగర్ లో విషాదఛాయలు నెలకొన్నాయి. ఈ పాపం ఎవరిది? కూలి కోసం వెళుతున్న కూలీలదా? లేక వేగంగా వస్తున్న కారుదా? ఈ మధ్యకాలంలో జరిగిన కొన్ని సంఘటనలను పరిశీలిస్తే మితిమీరిన వేగంతో జరిగిన ప్రమాదాలే ఎక్కువగా ఉన్నాయని అర్థమవుతుంది. ఒక్క క్షణం ఓపిక లేని, నెమ్మదిలేని జీవన విధానాలతో ఎందరో కుటుంబాలను అగాధాల పాలు చేసి వారి కుటుంబాలలో విషాదఛాయలు నింపుతున్నారు. ప్రమాదం జరిగిన కుటుంబాలకు ఎంతటి నష్టపరిహారాన్ని అందించినప్పటికీ వారి కుటుంబాలను సరిదిద్దగలమా? ఆ కుటుంబానికి న్యాయం చేయగలమా? సమాజంలో జరుగుతున్న కొన్ని,కొన్ని పొరపాట్లను చిన్న పొరపాటే అనుకుంటే ఇలాంటి సంఘటనలే జరుగుతాయి. ఏది ఏమైనా బాధిత కుటుంబాలను ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎవరికి వారే బాధ్యతా యుతంగా నడుచు కోవాలని మండల ప్రజలు కోరుతున్నారు . మితిమీరిన వేగంతో ప్రమాదాలను కొనితె చ్చుకొని కుటుంబాలను పాడు చేసుకోవద్దని అన్నారు.



# కొత్తగూడెం మున్సిపాలిటీలో కలెక్టర్ ఆకస్మిక పర్యటన

## – పలు అభివృద్ధి పనుల తనిఖీ



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 25 (మనం ప్రతినిధి) :** మంగళవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ కొత్తగూడెం మున్సిపాలిటీలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. ఎల్ఐసి కార్యాలయ వద్ద నిర్మిస్తున్న గ్రంథాలయ నిర్మాణ పనులు, ప్రగతి మైదానంలో నిర్మించనున్న రెండు టెన్నిస్ కోర్టులు, అథ్లెటిక్ ట్రాక్, దివ్యాంగుల కమ్యూనిటీ హాలు, రామవరం సాధన మైదానంలో నిర్మించనున్న బ్యాడ్మింటన్ కోర్ట్ నిర్మాణ పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పనుల్లో నాణ్యత పాటించాలని, నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. 15 వార్డులో గ్రంథాలయ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ తక్షణమే కాంపౌండ్ వాల్ నిర్మాణంతో పాటు లైబ్రరీలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా గ్రీనరీ పెంపొందించడానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రగతి మైదానంలో సింథటిక్ కోర్టు టెన్నిస్ కోర్ట్ నిర్మాణ పనులను తక్షణమే చేపట్టి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం దివ్యాంగుల కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. భవనానికి కాంపౌండ్ వాల్, మంచినీరు, విద్యుత్ సౌకర్యంతో పాటు టైల్స్ వేయించాలని ఆదేశించారు. రామవరం లోని సాధన మైదానాన్ని సందర్శించిన ఆయన రెండు బ్యాడ్మింటన్ కోర్టులు ఏర్పాటు పనులను తక్షణమే చేపట్టి పూర్తి చేయాలని చెప్పారు. పనుల్లో జాప్యం కావొద్దని ఆదేశించారు. ఈ కార్యక్రమాలల్లో మున్సిపల్ కమిషనర్ రఘు, డి ఈ నవీన్, ఏ ఈ రాము, కౌన్సిలర్ రూప తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం

- ముచ్చటగా మూడోసారి తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే
- ప్రతి కార్యకర్తకు అండగా ఉందాం
- బీఆర్ఎస్ వచ్చాక చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు తెలుపుదాం
- ప్రజాసేవ, నియోజకవర్గ అభివృద్ధే నా లక్ష్యం
- కుట్రలు చేయడం నాకు తెలియదు
- నిత్యం ప్రజల్లో ఉంటున్నా
- అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



**దమ్మపేట, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రతినిధుల సభ.... బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి సభలో ప్రసంగించిన ఎమ్మెల్యే. 5మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,4 మండలాల ఎంపీపీ లు,3మండలాల జెడ్పీటీసీ లు, ఎంపీటీసీ లు,సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డ్ మెంబర్ లు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.సభ అనంతరం వచ్చిన అందరికీ స్వయంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నం వడ్డించారు. అలాగే ప్రతి ఒకరితో ఆత్మీయంగా మాట్లాడారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని,ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని,బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని,ప్రజా సేవ నియోజకవర్గ అభివృద్ధే ఆయన లక్ష్యమని,కుట్రలు చేయడం రాదని,30సం రాజకీయ ప్రస్థానంలో నీతి నీతి నిజాయతీగా బ్రతికానని,నిత్యం ఏదో ఒక కార్యక్రమంలో ప్రజల్లో ఉంటున్నానని,అభివృద్ధి చేసి రేపు ఓట్లు అడుగుతానని,స్వార్ధ రాజకీయాలు చేసే వారు ఓట్లు అడిగేందుకు వస్తుంటారని వారిని ప్రజలే నిలదీయాలని,పార్టీలకు అతీతంగా అభివృద్ధి,సేవలు,సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నానని ప్రజలు ఆలోచించాల్సిన తరుణం ఆసన్నైందని...ప్రతి బీఆర్ఎస్ కుటుంబసభ్యులు ప్రజల్లోకి పథకాలను తీసుకువెళ్లాలని,అన్ని విధాలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అండగా ఉన్నారని,,అడిగిన వెంటనే చేసి పెట్టే ముఖ్యమంత్రి ఉండగా మనకు వేరే ఆలోచనే అవసరం లేదని అన్నారు.

# మలేరియా నివారణ మన అందరి బాధ్యత



**మధిర, ఏప్రిల్ 25 (మనం న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున జిల్లా మలేరియా విభాగం నుండి పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా. పృథ్వి ఆధ్వర్యంలో గ్రామాల్లో పట్టణాలో వివిధ ప్రాంతాలలో పారా మెడికల్ సిబ్బంది ద్వారా ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవ అవగాహన కార్యక్రమంలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిహెచ్సి మరియు దెందుకు రు ఎస్సి కాలనీ ఖమ్మం పాడు మహాదేవపురం, మడుపల్లి మధిర 1మధిర 2 సబ్ సెంటర్ పరిధిలోని జన సమూహాప్రాంతంలో ప్రజలకు అవగాహన పరిచి కరపత్రిక లు పంచినారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ రమాదేవి, పద్మావతి హెచ్ఇఓ గోవింద్ హెచ్ఎస్ సుబ్బలక్ష్మి హెచ్ఎస్ లంకా కొండయ్య, హెచ్వి బి కౌసెల్య ,ఎఎన్ఎమ్ లు, హెచ్వి లు ఐకెపీ ,అంగన్వాడీ, బస్తీ దవఖాన సిబ్బంది, పల్లె దవఖాన సిబ్బంది, జిపి సిబ్బంది పాల్గొన్నారు.

# పిడుగుపాటుకు గురై యువకుడు మృతి



**మధిర, ఏప్రిల్ 25 (మనం న్యూస్):** మధిర మండల పరిధిలోని మహాదేవపురం గ్రామానికి చెందిన జర్నలిస్టు సివిఆర్ వినోద్ అన్నయ్య రాజ్ కుమార్ (32) పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. స్నేహితులు తెలిపిన వివరాలు ప్రకారం ఏటి ఒడ్డున ఉన్న మొక్కజొన్న పొలం వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా ఏరు దాటే క్రమంలో ఏటిలో పిడుగు పడటంతో మృతి చెందినట్లు పక్కన ఉన్న స్నేహితుల పేర్కొన్నారు. పక్కన ఉన్నవారు ఏరు దాటారు ఇతను దాటే లోపల పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పిడుగుపాటుకు అకాల మరణం పొందిన రాజ్ కుమార్ కుటుంబ సభ్యులు గ్రామస్తులు కన్నీరు మునీరుగా విలపిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అనారోగ్య కారణాలతో మరణించిన పోలీసుల కుటుంబాలకు చెక్కులను అందజేసిన జిల్లా ఎస్పీ



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 25 (మనం ప్రతినిధి) :** కొత్తగూడెం 2టౌన్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ ఇటీవల గుండెపోటుతో మరణించిన ఏఎస్సై కె.శ్రీనివాసరావు కుటుంబానికి 1 లక్ష రూపాయల చేయూత నగదును మరియు కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వర్తిస్తూ అనారోగ్య కారణాలతో మరణించిన పి నరసింహారావు కుటుంబానికి భద్రతా ఎక్స్గ్రేషియా నగదు 4 లక్షల రూపాయల నగదును చెక్కుల రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ వినీత్ జి మాట్లాడుతూ పోలీసు అధికారులు మరియు సిబ్బంది ఎప్పటికప్పుడు తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు మరియు జూనియర్ అసిస్టెంట్ మధు మరియు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్తు మార్చేదే బీఆర్ఎస్ పార్టీ

## – మండల వ్యాప్తంగా గులాబీ శ్రేణుల సంబరాలు

## – పల్లె పల్లెలో ఎగిరిన గులాబీ జెండా



**ఆళ్లపల్లి, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల వ్యాప్తంగా గులాబీ జెండాలు రెపరెపలాడాయి. మండల పరిధిలోని 12 గ్రామపంచాయతీలో ఆ గ్రామాల సర్పంచులు గ్రామ అధ్యక్షులు జెండా ఎగురవేశారు ఈ సందర్భంగా వారు జై తెలంగాణ జై కేసీఆర్ అనే నినాదాలతో సంబరాలు చేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు మార్చే శక్తి బి ఆర్ ఎస్ పార్టీ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, మర్కోడు గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి రవి, యాసరపు బాబు,పాయం వెంకటనారాయణ, కొమరం నరసింహారావు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్కె బాబా, ఆళ్లపల్లి గ్రామ అధ్యక్షులు కాసనబోయిన నరేష్, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# సర్పంచ్ కోట రామారావుకు సన్మానం



**మధిర, ఏప్రిల్ 25 (మనం న్యూస్):** మండల పరిధిలోని ఇల్లూరు గ్రామం జాతీయ ఉత్తమ పంచాయతీ గా ఎన్నిక అయినందుకు ఆ గ్రామ సర్పంచ్ కోటరామారావు విశ్వ జనని ఫౌండేషన్ వారు నరసరావుపేట లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ముఖ్య నాయకులు వారికి అభినందనలు తెలియజేశారు.

# సీఎం కేసీఆర్ పాలన దేశానికే ఆదర్శం

- పార్టీని మనం కాపాడుకుంటే..పార్టీ మనను కాపాడుతుంది
- సత్తుపల్లిలో బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సమావేశంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య
- సత్తుపల్లిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పనులను తెలుపుతూ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అధ్వర్యంలో ఏర్పాటుచేసిన 200 అడుగుల వెడల్పు, 10 అడుగుల ఎత్తు గల భారీ హోల్డింగ్ ను బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీని పురస్కరించుకొని ఆవిష్కరించిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య
- సత్తుపల్లి నుండి కొవ్వూరు వరకు రైల్వే లైనును నిర్మాణం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాన్ని ప్రతిపాదించిన ఎమ్మెల్యే సండ్ర
- ఎల్ఈడి స్క్రీన్‌లపై సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి పనులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రదర్శన

**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** సత్తుపల్లి పట్టణంలో నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ పార్టీ ప్లీనరీ సందర్భంగా ప్రజాప్రతినిధుల సభను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లిలోని అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లికి పూలమాల వేసి మోటార్ సైకిల్ పై ర్యాలీగా విచ్చేసి బిఆర్ఎస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి ప్లీనరీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సత్తుపల్లి వాసులు రైల్వే ప్రయాణం చేయాలంటే ఖమ్మం, కొత్తగూడెం, ఏలూరు, విజయవాడ పోయి రైలు ప్రయాణాన్ని ప్రారంభించాల్సిన స్థితి ఉందని, సింగరేణి వారు ఏర్పాటు చేసిన 670 కోట్ల రూపాయల నిధులతో భద్రాచలం రోడ్డు నుండి సత్తుపల్లి వరకు రైల్వే లైను నిర్మాణం పూర్తి ఆయనను ఇది బొగ్గు రవాణాకు మాత్రమే ఉపయోగిస్తున్నారని, సత్తుపల్లి నుండి ఆంధ్రప్రదేశ్ లోని కొవ్వూరు వరకు 116.8 కిలోమీటర్ల దూరంకి రైల్వే లైను నిర్మించి ప్రజారావాణకు అనుగుణంగా మార్చినట్లయితే సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని రైల్వే నిర్మాణం చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానాన్ని ప్రతిపాదించారు. పార్టీ కోసం ప్రతి



ఒక్క కార్యకర్త సైనికుల పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. లేనిదిలో పలువురు ప్రజాప్రతినిధులు వ్యవసాయం, రైతు సంక్షేమం, దేశానికి దిక్సూచి దళిత బంధు, అంబేద్కర్ విగ్రహం, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, సబ్బండ వర్గాల సంక్షేమం, విద్యా వైద్య రంగాల సమగ్ర అభివృద్ధి, రైతుల ఆత్మబంధువు కేసీఆర్ తదితర తీర్మానాలను ప్రతిపాదించి ఆమోదించారు.

# వాడవాడలో మేడే ను ఘనంగా నిర్వహించండి

– సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపు

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవనంలో పార్టీ మండల జనరల్ బాడీ సమావేశం అంగిరేకుల నరసయ్య అధ్యక్షతన జరిగింది ఈ యొక్క సమావేశానికి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు శ్రీను మాట్లాడుతూ చికాగో నగరంలో వెట్టి చాకిరి విముక్తి కోసం వేల మంది కార్మికుల బలిదానంగా రక్తపు మడుగులో తడిసి ముద్దయి పుట్టిన ఎర్రజెండా కార్మిక కర్షకుల చిహ్నామైనటువంటి ఎర్రజెండా పుట్టినరోజు పండగను వాడవాడనా ఎర్రజెండాలు ఎగరవేసి మేడే వారోత్సవాలను వారం రోజులు ఘనంగా నిర్వహించాలని అన్నారు యొక్క కార్యక్రమంలో కార్మికులోకం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు మండలంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఇప్పటికే మండలంలో ఎనిమిది జోన్లుగా విభజించి పేద ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన అనేక పోరాటాల నిర్వహించిన చరిత్ర సిపిఎం అని ఈ యొక్క సందర్భంగా ఆశయాలు అంగన్వాడీలు గ్రామ దీపికలు ఆశా కార్యకర్తలు



అసంఘటిత కార్మికులు పెద్ద ఎత్తున ఈ యొక్క మేడే కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు గ్రామాలలో ర్యాలీలు ప్రదర్శనలు కూడా నిర్వహించాలని ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో బిగి రమేష్ వేగినాటి వెంకట్రావు తుళ్లూరి నాగేశ్వరరావు పద్మనాభల సుధాకర్ దాసరి మహేందర్ నాగటి సురేష్ గుండుమల్ల ఉపేందర్ ఇప్పుల పుష్పవతి రేపాకుల వెంకన్న రామనబోయిన రవి దొండేటి నిర్మల్ రావు పప్పుల ప్రసాద్ కటకం శంకర్ పప్పుల ఉపేందర్ పాల్గొన్నారు

# అర్హులైన అందరికీ పెన్షన్ మంజూరు చేయాలి

– జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, వివోఏలను పర్మినెంట్ చేసి జీతాలుపెంచాలని ఎంపీడీవోకి వినతి పత్రం అందించిన సిపిఎం పార్టీ బృందం

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి అర్హులైన వికలాంగులకు పెన్షన్ మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు మంజూరు చేయాలని ఎంపీడీవో జయరాం కి వింత పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతమంది ఆన్లైన్లో పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకొని ఎదురు చూస్తున్నారని వారికి వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న పెన్షన్ దారులు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడంపై ఆయన ఖండించారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే కొత్త పెన్షన్లను మంజూరు చేయించాలని కోరారు. మండల కేంద్రంలో వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ ఆఫీసులకు వచ్చిన ప్రజలకు పబ్లిక్ టాయిలెట్స్ లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వివో ఏ లను పర్మినెంట్ చేసి జీతాలు పెంచాలని కోరారు



## మున్సిపల్ చైర్ పర్సన్ కాపుసీతాలక్ష్మి ఆతిథ్యాన్ని స్వీకరించిన మాజీమంత్రి తుమ్మల

**కొత్తగూడెం, ఏప్రిల్ 25 (మనం ప్రతినిధి) :** బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశ ముఖ్యఅతిథిగా పాల్గొనడానికి కొత్తగూడెం వస్తూ మార్గమధ్యలో కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి నివాసానికి వెళ్లిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి దంపతులు తుమ్మల నాగేశ్వరరావుకు తేనేటి విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు స్వాగతం పలుకుతూ బొకే ఇచ్చి శాలువాతో చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి కాపుకృష్ణ దంపతులు సన్మానించారు.



## రాయిగూడెంలో ప్రారంభమైన కంటి వెలుగు కార్యక్రమం

**నేలకొండపల్లి, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** నేలకొండపల్లి మండల పరిధిలోని రాయి గూడెం నందు ఈరోజు డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్ అధ్యక్షతన కంటి వెలుగు కార్యక్రమమును నేలకొండపల్లి మండల వైస్ ఎంపీపీ పోతానపు నాగయ్య మరియు గ్రామ సర్పంచ్ తీగ ఉపేంద్రమ్మ ప్రారంభించారు. ఏప్రిల్ 25 నుండి మే 9 వరకు మొత్తం 11 రోజులు జరుగును. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఎంపీపీ కోరారు.గ్రామ సర్పంచ్ ఉపేంద్రమ్మ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న 18 సంవత్సరాలు పైబడిన వారందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు , ఎన్నబోయిన శ్రీను , గ్రామ సెక్రెటరీ జె విజయలక్ష్మి , ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది భూక్య వీరన్న హెచ్ ఇ ఓ, కంటి వెలుగు డాక్టర్ మనీ బాబు, జె ఏడుకొండలు, పి ఎం ఎం ఓ వీణ, గ్రామ ఏఎన్ఎం టి ,ఉమాదేవి , జు సుగుణ ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.



## షర్మిల అక్రమ అరెస్టు ఖండిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**నేలకొండపల్లి, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైస్ షర్మిల రెడ్డి అక్రమ అరెస్టును ఖండిస్తూ ఈరోజు పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైయస్ షర్మిల రెడ్డి పాలేరు నియోజకవర్గ వ్యక్తిగత నాయకులు నంద్యాల రవీందర్ రెడ్డి, వైఎస్ఆర్టీపీ వైరా నియోజకవర్గ కోఆర్డినేటర్ ధర్మసోత్ రామ్ నాయక్ , పాలేరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, టీ .పాలెం మండల అధ్యక్షులు వాలూరి సత్యనారాయణ, నేలకొండపల్లి మహిళా విభాగ అధ్యక్షులు గొడవర్తి స్వరూప రాణి, ప్రధాన కార్యదర్శి చిట్యాల సైదుబాబు, మైనారిటీ సంఘం అధ్యక్షులు ఓజు. ఆరిఫ్ కాశి. బోయిన ఉపేందర్ ,బత్తిని యాలాద్రి గౌడ్ ,పంబ జయరాజ్ ,ఆడెపు వీరాంజనేయులు, నరేష్ ముదిరాజ్, మర్రి రవీందర్ రెడ్డి , జంగం సైదారెడ్డి ,సూర్యనారాయణ ,జల్లేపల్లి వెంకన్న, అనబత్తుల కృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** సత్తుపల్లి మండలం రామానగరం గ్రామంలో మెయిన్ సెంటర్ వద్ద బిఆర్ఎస్ పార్టీ దిమ్మ శంకుస్థాపన చేసి పార్టీ నాయకులుతో కలసి జండా ఎగరవేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు మోటాపోతుల నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ సత్తుపల్లి మండల పార్టీ ప్రెసిడెంట్ యాగంటి శ్రీనివాసరావు, అనంతరం గ్రామంలో ఉన్న ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అనేక పథకాలు గురించి గ్రామం లో ఉన్న ప్రజలకు తెలియజేశారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ముందుకు నడిపించాలని గ్రామ ప్రజలను యాగంటి శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో తాటికొండ పుల్లారావు, నాగబతిని చంటి, కామ సంసోను, పిల్లి జయకుమార్ , శిరసాని పాపారావు , సాలి విజయ్, బుద్ధ కుమార్, బొందల మధు, అద్దూరి శేషగిరి , పిల్లి ఇరిమియా, కేశపోగు కామేశ్వరరావు, రావుల కృష్ణారావు, రాజులపాటి వీరభద్రం, రాజులపాటి వెంకటస్వామి తడుతరులు పాలొగొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే తెలంగాణలో అభివృద్ధి



**మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 25 (మనం న్యూస్)** : ఈరోజు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కంబాలపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంద వీరన్న మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ తోనే తెలంగాణలో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్యాల వెంకన్న మాజీ ఎంపిటిసి పోలే పొంగు ఎల్లయ్య రైతు సొసైటీ మెంబర్ దాసరి మోహన్ రావు మరియు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అభిమానులు పాల్గొనడం జరిగింది

# గౌరవ వేతన సాధనకై చలో వరంగల్ తరలి వెళ్లిన కేసముద్రం రేషన్ డీలర్లు



**కేసముద్రం, ఏప్రిల్ 25 (మనం న్యూస్)** : ఈరోజు కేసముద్రం మండలంలోని రేషన్ డీలర్లు రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు గొర్రె వెంకన్న ఆధ్వర్యంలో రేషన్ డీలర్లు వరంగల్ కు తరలి వెళ్ళినారు రేషన్ డీలర్లు ఆర్థికంగా ఎంతో వెనకబడి కుటుంబాలను పోషించుకోవటం కష్టంగా ఉంది కావున దయచేసి రేషన్ డీలర్లకు గౌరవ వేతనం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుకున్నారు.ఈకార్యక్రమంలో గొర్రె వెంకన్న అధ్యక్షులు, జంపాల రమేష్, మూసాల రజిత, వెంకట్రావు, భారతి, రాజయ్య, రాంబాబు, హుస్సేన్, ఎం. శ్రీను, ఖాజా, బి. భాస్కర్, రాజు, , రవి, సురేష్, యాకయ్య, హేమ, మొత్తం 40 మంది తరలి వెళ్లారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం



**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 25 (మనం న్యూస్)** : మహబూబాబాద్ టౌన్ స్థానిక నెహ్రూ సెంటర్లో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మహబూబా బాద్ గవర్నమెంట్ హాస్పిటల్ వైద్యులు '' నిల్వ ఉండే నీటిని తొలగిద్దాం దోమల వృద్ధిని అరికడదాం'' అంటూ ప్లకార్డులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీ హెచ్ ఎమ్ ఓ హరీష్ రాజ్ , రాజు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రతి పల్లెలోను గులాబీ జెండా



**మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 25 (మనం న్యూస్)** : మహబూబాద్ జిల్లా కేంద్రంలోని చిన్న గ్రామపంచాయతీయేనా మోట్ల తండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈరోజు బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ సుమన్ గ్రామ పార్టీ నాయకులు చెన్నబోయిన అశోక్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది

# రోడ్ అలైన్మెంట్ మార్పు చేయాలి

## – ప్లాట్ల బాధితులు



**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 25 (మనం న్యూస్)** : జిల్లా కేంద్రంలో వలిగొండ భద్రాచలం జాతీయ రహదారి ని మానుకోట పట్టణంలో అలైన్మెంట్ ను మార్చాలంటూ బీఆర్ఎస్ ప్లీనరీ కి వస్తున్న ఎం.పి కవిత, ఎమ్మెల్యే శంకర్ నాయక్ లను అడ్డుకొని భూ నిర్వాసితులు రాస్తారోకో నిర్వహించారు. నేషనల్ హై వే అలైన్మెంట్ మార్చాలని నినాదాలతో భూ నిర్వాసితులు హోరెత్తించారు. రాస్తారోకోతో రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి రాకపోకలు స్థంభించాయి. ఈ సందర్భంగా భూ నిర్వాసితుడు వెంకన్న మాట్లాడుతూ... వలిగొండ, భద్రాచలం నేషనల్ హై వే భూ సేకరణలో భాగంగా నిరుపేదల స్థలాలు బలవంతంగా లాక్కోవడం దారుణమన్నారు. మున్సిపల్ లో తీర్మానం చేయకుండా భూ సేకరణ తగదన్నారు.స్థలాల యజమానుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండా భూ సేకరణ చేసి నిరుపేదల బతుకుల్లో మట్టి కొట్టవద్దన్నారు. భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించే వరకు హై వే పనులు సాగనివ్వబోమని ఆయన హెచ్చరించారు.

# మనం మహబూబాబాద్

# అవసరం మేరకు పాత కార్యాలయ భవనాల కేటాయింపు

## – జిల్లా కలెక్టర్ కె.శశాంక



**మహబూబాబాద్, ఏప్రిల్ 25 (మనం ప్రతినిధి):** జిల్లా కలెక్టర్ కె.శశాంక పట్టణంలోని పాత కలెక్టరేట్ కార్యాలయాల భవన సముదాయాలను చుట్టూ ఉన్నటువంటి వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయము, ట్రెజరీ కార్యాలయం, డి డబ్ల్యు ఓ పంచాయతీ ,ఈడి ఎస్.సి కార్యాలయాలను అదేవిధంగా డిఆర్డిఓ కార్యాలయాలను పరిశీలించి అవసరమైన మేరకు వాటిని వివిధ కార్యాలయ పనులకు కేటాయించేందుకుగాను అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు.మంగళవారంనాడు జిల్లా కలెక్టర్ శశాంక పాత కలెక్టరేట్ భవనాన్ని పరిశీలించి అందులో ప్రారంభమయ్యే యూత్ ట్రైనింగ్ సెంటర్ గదులను పరిశీలించి యూత్ ట్రైనింగ్ సెంటర్ నిర్వాహణకు అవసరమైన అన్ని సదుపాయాలు ఉన్నందున త్వరగా ప్రారంభించాలని, ఇదివరకే ఈ భవనంలో ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించినందున ఎటువంటి ఇబ్బందులు ఉండవని అన్ని ఏర్పాట్లతో మొదలుపెట్టాలని అధికారులను ఆదేశించారు. యూత్ ట్రైనింగ్ సెంటర్ నిర్వహణకు తీసుకువచ్చినటువంటి ఫర్నిచర్ ను పరిశీలించారు. ఇతర శాఖల సిబ్బంది ట్రైనింగ్ కొరకు భవనంలోని ఒకటి రెండు గదులను ఖాళీగా పెట్టి మిగతా గదులను అవసరానికి తగ్గట్టుగా వాడుకోవాలని అన్నారు.వైద్య ఆరోగ్యశాఖ ట్రెజరీ కార్యాలయాల, పంచాయతీ కార్యాలయ భవనాలలోని గదులను పరిశీలించి స్థలానికి తగ్గట్టు కార్యాలయాలకు, హాస్టళ్లకు వాటి అవసరానికి అనుగుణంగా కేటాయించేందుకు చర్యలు చేపడతామని అన్నారు.అనంతరం డి ఆర్ డి ఓ కార్యాలయంలో శిశు గృహ, చిల్డ్రన్ హోమ్, మహిళా ప్రాంగణం నిర్వహణ ఏర్పాటు కై భవనాన్ని, చుట్టూ పరిసరాలను పర్యవేక్షించి అధికారులకు తగు సలహాలు, సూచనలు చేశారు. ఈ పర్యవేక్షణలో డి డబ్ల్యు ఓ వరలక్ష్మి ఏటిడిఓ సత్యవతి ఆర్ సి ఓ రాజ్యలక్ష్మి , ట్రైబల్ వెల్ఫేర్ ఏవో సాగర్, కలెక్టరేట్ ఏవో వెంకటరమణ, ట్రెజరీ కార్యాలయ సిబ్బంది, వైద్యశాఖ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దోమలు పెరగకుండా ఫ్రై డే డ్రై డే పాటించాలి



**మహబూబాబాద్, ఏప్రిల్ 25 (మనం ప్రతినిధి):** దోమల ద్వారా మలేరియా,డెంగ్యు, ఫైలేరియా, చికెన్ గునియా, వ్యాధులు సంభవించునని, దోమలు పెరగకుండా, ఫ్రైడే డ్రై డే పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్యధికారి డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. మంగళవారంనాడు ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వైద్యాధికారి డాక్టర్ హరీష్ రాజు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా హరీష్ రాజ్ మాట్లాడుతూ, దోమల ద్వారా మలేరియా,డెంగ్యు, ఫైలేరియా, చికెన్ గునియా, వ్యాధులు సంభవించునని, దోమలు పెరగకుండా, ఫ్రైడే డ్రై డే పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీళ్ల నిలువ ఉండకుండా చూడాలని,, దోమల భారీ నుండి రక్షించుకోవాలంటే మస్కిటో నెట్స్ వాడాలని, మురికి కాలువలో వాడిన ఇంజన్ ఆయిల్ గనుక పోస్తే లార్వా చనిపోతుందని పేర్కొన్నారు.జ్వరం వస్తే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సంప్రదించి మలేరియా రక్త పూతలు ఇవ్వాలని, ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నుండి నెహ్రూ సెంటర్ వరకు వైద్య సిబ్బంది మరియు బిఎస్సి నర్సింగ్ స్టూడెంట్స్ తో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష్, డాక్టర్ బిందు శ్రీ, జనరల్ హాస్పిటల్, ఐసి సూపరిడెంట్ డాక్టర్ వెంకన్న,డిప్యూటీ మాస్ మీడియా ఇన్చార్జి కెవి రాజు, పురుషోత్తం హెల్త్ ఎడ్యుకేటర్, హెచ్ ఈ ఓ గోపీచంద్,, సి హెచ్ ఓ కృష్ణార్జున రావు, అర్బన్ వైద్యాధికారి,రౌఫ్, రామకృష్ణ హెచ్ ఈ ఓ,, ఆశా కార్యకర్తలు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వాడవాడన మేడే ఎర్రజెండా ఎగరవేయాలి



**మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 25 (మనం న్యూస్)** : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే న వాడవాడనా ఎర్రజెండాలు ఎగురవేసి కార్మిక కర్షక ఐక్యతను చాటాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు . సిపిఐ కొరవి మండల కౌన్సిల్ సమావేశం పార్టీ కార్యాలయంలో జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్మిక రంగం వీరోచిత పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక హక్కులను ,కార్పొరేట్ శక్తులకు దాసోహం అయిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక శక్తిని దోపిడీ చేయడాన్ని ప్రతిఘటించడానికి కార్మికులు ఐకమత్యంగా మరో మేడే ఉద్యమం కొనసాగించ డానికి మే డే సందర్భంగా వాడవాడలో ఎర్రజెండాలు ఎగురవేసి కార్మిక శక్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్ ,మండల కార్యదర్శి కరణం రాజన్న, ఏఐటీయూసీ నాయకులు బొల్లం ఉప్పలయ్య, బుర్ర సమ్మయ్య ,తురక రమేష్ ,కన్నె వెంకన్న ,నర్సింగం గురవయ్య, నల్లు మధుసూదన్ రెడ్డి , అప్పాల వెంకన్న ,నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు నాయకుడు లేడు

**- రేవంత్ ఆరోపణలు నిరూపించమంటే తోకముడిచాడు**
**- నిస్వార్థంగా డోర్నకల్ ప్రజలకు సేవలందిస్తున్నా**
**- ప్రతి పథకం ప్రజలకు చేర్చాను - ఓటరు దేవుళ్లు దీవించాలి**
**- మరిపెడ బీఆర్ఎస్ ప్లీనరీలో ఎమ్మెల్యే రెడ్యానాయక్**




**మరిపెడ, ఏప్రిల్ 25 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీకి నాయకుడు లేడని, రేవంత్ రెడ్డి తనపై చేసిన ఆరోపణలు నిరూపించ మంటే ఒక్క నాయకుడు నిరూపించలేక తోక ముడిచారని, ప్రతి పక్షాలకు తనని విమర్శించే అర్హత లేదని, డోర్నకల్ ప్రజలకు తాను చేసిన సేవలు మరే నాయకుడు చేయలేదని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ విపక్షాలపై విరుచుకుపడ్డారు. 24 గంటలు ప్రజా సేవలో ఉండే తనపై ఆరోపణలు చేసి పబ్బం గడుపుకోవాలని చూస్తూ ప్రజలు ఊరుకోరని, ప్రజలకు నిస్వార్థంగా సేవలందిస్తున్న తనకే నియోజకవర్గంలో ఓటు అడిగే హక్కు ఉందన్నారు. గంజి తాగి, పచ్చి పులుసుతో తిని ఇక్కడి ప్రజలతో మమేకమైన జీవితం తనదని, కాంగ్రెస్ కు నాయకులు లేక పక్క జిల్లాల నుంచి అరువు తెచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. మంగళవారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ఒంటి కొమ్ము లక్ష్మారెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన డోర్నకల్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ మినీ ప్లీనరీ సమావేశానికి మానుకోట జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ మాలోత్ కవిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావులతో కలిసి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలు, సంక్షేమాలపై తీర్మాణాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలని, నూతన పార్లమెంట్ భవనానికి డా. బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని తీర్మాణం చేసి సభ్యులతో ఆమోదింపజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్టంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మరే రాష్టంలో లేవన్నారు. కేసీఆర్ విజన్ వల్లే నేడు తెలంగాణ రాష్టం దేశానికే అన్నం పెట్టే స్థాయికి ఎదిగిందన్నారు. ప్రతి ఇంటికి బీఆర్ఎస్ పథకాలు అందాయని, సంక్షేమం పొందని ఇల్లు లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ ఓటు వేస్తే బీఆర్ఎస్ బంపర్ మెజారిటీతో గెలుస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ చేసిన పనులను, ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ గెలుపునకు నిరంతర శ్రామికుల్లా పని చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ యువనేత ధరంసోత్ రవిచంద్ర, జడ్పీ వైస్ చైర్మెన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణ రెడ్డి, బీఆరెస్ జిల్లా నాయకులు రామడుగు అచ్యుత రావు, కుడితి మహేందర్ రెడ్డి, గుగులోత్ వెంకన్న, ఆయూబ్, జిల్లా కోఆప్షన్ యాకుబ్ పాషా, పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డి, ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్‌శారదా రవీందర్, మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి, వైస్ ఎంపీపీ గదె అశోక్ రెడ్డి, వైస్ చైర్మెన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, యూత్ అధ్యక్షుడు భరత్ కుమార్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు తాల్లపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు కాలునాయక్, మండల ఉపాధ్యక్షుడు నారెడ్డి సుదర్శన్‌రెడ్డి, చందు రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఉప్పల నాగేశ్వర రావు, కేసముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంట్ల మహిపాల్ రెడ్డి, బీఆర్ ఎస్ నాయకులు పానుగోతు వెంకన్న, దిగజర్ల శ్రీను, షేక్‌మక్సూద్, గొల్కొండ వెంకన్న, శ్రీపాల్ రెడ్డి, దుస్స నర్సయ్య, దిగజర్ల ముఖేష్, గంధసిరి కృష్ణ, ఏడు మండలాల ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# పంట నష్టం నమోదును త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కె.శశాంక.**



**మహబూబాబాద్, ఏప్రిల్ 25 (మనం ప్రతినిధి):** పంట నష్టం నమోదు ప్రక్రియను 3 రోజులలో వేగవంతంగా పూర్తి పారదర్శకంగా నమోదు చేసి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు.మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఈ మధ్య కురిసిన వర్షాలకు,ఈదురుగాలులకు నష్టపోయిన రైతుల పంటలకు నష్టపరిహారం చెల్లించేందుకు గ్రామాల వారీగా సర్వే చేసి ఖచ్చితంగా పంట నమోదును త్వరగా పూర్తి చేయాలని ఎ ఈ ఓ,ఏ డీఏ, ఏ ఓ, అధికారులను ఆదేశించారు. జిల్లాలో సుమారు 70 గ్రామాలలో దాదాపు 11,677 ఎకరాలలో సుమారు 9,403 మంది రైతులకు సంబంధించిన వరి, మొక్కజొన్న, మామిడి పంటలు నష్టం వాటిల్లిందని అంచనా వేయడం జరిగిందని వాటిని రికార్డు పరంగా రైతుల పంట పొలాల వద్దకు వెళ్లి ఏ ఈ ఓ లు పంట నష్టాన్ని క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని, నష్ట పోయిన రైతులకు సంబంధించిన ఆధార్ కార్డు,బ్యాంక్ పాసుపుస్తకము వివరాలు నమోదుకై తీసుకోవాలని అన్నారు. ఎవరి ఒత్తిడులకు లోను కాకుండా ఏ ఈ ఓ లు పంట నష్టం నమోదు చేయాలని, ఏ ఓ లు వాటిని స్క్రూటినీ చేయాలని అన్నారు. ఈ యొక్క ప్రక్రియను మూడు రోజులలోగా పూర్తి చేయాలని , నష్టం వాటిల్లినటువంటి గ్రామాలను సందర్శించి పంట నష్టపోయిన రైతుల యొక్క పంట పొలాల ఫోటోలు సేకరించాలని దాని వలన రికార్డు పరంగా సులభంగా ఉంటుందని సలహా సూచనలు చేశారు. అదేవిధంగా ఎవరైతే పంట ఖాస్తు చేస్తున్నారో వారి పేరును మాత్రమే నమోదు చేయాలని అన్నారు. నష్టపోయిన పంటను నమోదు చేసేటప్పుడు ఆ పంట యొక్క స్థితి ని పరిశీలించి రికార్డు చేయాలని అన్నారు. పంట నష్టాన్ని ఏ ఈ ఓ లు అంచనా వేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యు) ఎం.డేవిడ్, ఆర్డీఓ డి.కొమురయ్య, అగ్రికల్చర్ అధికారి , హార్టికల్చర్ అధికారి సూర్యనారాయణ, సిపిఓ సుబ్బారావు, పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్, ఏ డి ఏలు, ఏవో లు ఏఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ మైండ్ స్కూల్ ప్రోత్సాహంతో విద్యార్థుల ఆర్థిక సహాయం

**డోర్నకల్, ఏప్రిల్ 25 (మనం న్యూస్) :** మహబూబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని పెరుమాండ్లసంకీసలో కిడ్నీ నొప్పితో బాధపడుతున్న పోతుగంటి రమాకు హార్దిక తోడ్పాటు అందిస్తామని రోజువారీ దాచుకుని కూడబెట్టిన డబ్బు నుండి చిలకొడు లిటిల్ మైండ్ స్కూల్ విద్యార్థులు ముందుకొచ్చి హార్దికంగా 2000/-.రూపాయలు,పండ్లు,పాలు పౌష్టికాహారం కొరకు అందించారు. పోతుగంటి రమ తల్లిదండ్రులైన తేరాల వెంకన్న ఇంటి వద్దకు లిటిల్ మైండ్ స్కూల్ కరస్పాండెంట్ గుగులోత్ మల్సూరు ,డైరెక్టర్ మహేశ్వరి, టీచర్స్ బృందం విద్యార్థులు రెండు బస్సులతో వచ్చి కరస్పాండెంట్ గుగులోతు మల్సూర్ అధ్యక్షతన పోతుగంటి రామకు విద్యా ర్థులతో పాటు అందజేశారు.విద్యార్థులు చేస్తున్న ఈ సహాయానికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొబ్బలక్ష్మి, మాజీ సర్పంచ్ శెట్టి వెంకన్న,ఉప సర్పంచ్ వెంకటరెడ్డి, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు పఠాన్ ఘోరి,వేమూరి వెంకటేశ్వర్లు,లాలయ్య స్కూల్ టీచర్స్, పాల్గొన్నారు.



# రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

**- మరిపెడ డీలర్ల అధ్యక్షుడు భూక్య కిషన్**



**మరిపెడ, ఏప్రిల్ 25 (మనం న్యూస్):** రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని, వెంటనే డీలర్ల సమస్యలు పరిష్కరించి గౌరవ వేతనం ప్రకటించాలని రేషన్ డీలర్ల సంఘం మరిపెడ మండల అధ్యక్షుడు భూక్య కిషన్ నాయక్ కోరారు. రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారించాలని, రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర రేషన్ డీలర్ల జేఏసి జూన్ నుంచి నిరవధిక సమ్మెకి పిలుపునిచ్చిన క్రమంలో హన్మకొండలో నిర్వహిస్తున్న గౌరవ వేతన సాధన సభకు మంగళవారం మరిపెడ మండల రేషన్ డీలర్లు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా భూక్య కిషన్ నాయక్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో క్షేత్రస్థాయిలో పని చేస్తున్న రేషన్ డీలర్లు నాచుమాత్రపు కమిషన్ తో పని చేస్తూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డీలర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం దాటవేత ధోరణి అవలంభిస్తూ, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న కమిషన్ కూడా ఇవ్వకుండా రేషన్ డీలర్లపై సవతి తల్లి ప్రేను చూపిస్తుందని ఆరోపించారు. గౌరవ వేతన సాధన సభకు డీలర్లు అందరూ హాజరయ్యారని జేఏసి ఏ కార్యక్రమాని పిలుపునిచ్చిన ఇదే స్ఫూర్తితో పోరాడి తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు కృషి చేసి సాధించుకుందామన్నారు. తరలి వెళ్లిన వారిలో మరిపెడ మండల రేషన్ డీలర్లు ఉన్నారు.

# అంగన్వాడీ స్కూల్లో ఫ్రీ స్కూల్ మేళా



**గార్ల, ఏప్రిల్ 25 (మనం న్యూస్):** అంగన్వాడి స్కూల్లో ప్రైవేట్ స్కూళ్లకి దీటుగా అంగన్వాడి టీచర్లు బోధించడం జరుగు తుందని సూపర్వైజర్ శారద అన్నారు . బెస్త బజార్ తాసిల్దార్ బజార్ గార్ల 1 సెంటర్ల ఆధ్వర్యంలో మంగళవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక మసీద్ సెంటర్ లో నిర్వహించిన ఫ్రీ స్కూల్ మేళా కార్యక్రమంలో సూపర్వైజర్ శారద పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ల ద్వారా బాలింతలకు చిన్న పిల్లలకు పోషక ఆహారంతో కూడిన భోజనం అందిస్తుందని పిల్లలు ఎదుగుదలకు ఆహారం ఎంతో దోహదపడుతుందన్నారు పిల్లల ఎదుగుదల గురించి తల్లులకు తగిన సూచనలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు అంగన్వాడి స్కూల్లో నేర్చుకున్న విషయాల పిల్లలు వారి తల్లుల ఎదుట డాన్సులు పోయెమ్స్ తదితర ప్రదర్శనలు చేశారు. అనంతరం అంగన్వాడి సెంటర్లో చదివిన ఐదు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాలు గల పిల్లలకు సూపర్వైజర్ శారద చేతుల మీదుగా ప్రోగ్రెస్ కార్డులు పంపిణీ చేశారు ఇకపై వీరు ప్రైమరీ స్కూలు కు వెళ్లేందుకు అర్హులని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు శారద కృష్ణకుమారి పద్మావతి తల్లులు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం

**గార్ల, ఏప్రిల్ 25 (మనం న్యూస్):** మలేరియా నివారణకు పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ ఎంపీపీ శివాజీ చౌహన్ అన్నారు. జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అవినాష్ ఆధ్వర్యంలో ప్రపంచ దినోత్సవం సందర్భంగా గార్ల మండల కేంద్రంలోని స్థానిక కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం నుండి గార్ల పట్టణ పురవీధుల గుండా దోమతెరలు వాడండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ దోమతెరలు వాడడం ద్వారా మలేరియా రాకుండా నివారించవచ్చునని, అలాగే పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని ప్రజలకు తెలియజేశారు. అనంతరం కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలకు, ఆశావర్కర్లకు, అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి దోమల నివారణకు సహకరిస్తే మలేరియాను పూర్తిగా నివారించవచ్చని వివరించారు. ఈ ర్యాలీ అవగాహన సదస్సులో ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్ డాక్టర్ రాజకుమార్ సూపర్వైజర్లు శ్రీహరి ఇస్మాయిల్ బేగ్ రాధాకృష్ణ బుజ్జమ్మ ఎంఐ ఎల్ హెచ్ పి ఎస్ ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

